1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

ఆక్రమించిన పోచారం ప్రాజెక్టు భూమి పరిశీలన



నవతెలంగాణ నాగిరెడ్డిపేట్

పోచారం ప్రాజెక్టుకు సంబంధించిన ఆక్రమించిన 30 గుంటల భూమిని బుధవారం ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులు పరిశీలిం చారు. గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి 30 గుంటల పోచారం ప్రాజెక్టు స్థలాన్ని ఆక్రమించినట్లు వారు పేర్కొన్నారు. ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపారు. ఆక్రమణ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఇరిగేషన్ డిఈ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ మల్లేష్, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ ఐ మొహమ్మద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మొక్కు తీర్చుకునేందుకు వెళ్లి మృత్యువాత

- వాగులో పడి బాలుడు మృతి



నవతెలంగాణ-తాడ్వాయి

మొక్కులు తీర్చుకుందామని వెళ్లి వాగులో జారిపడి బాలుడు మృతిచెందిన ఘటన బుధవారం భీమేశ్వర ఆలయ ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం.. రాజంపేట్ మండల్ గుడి తండా కుచెందిన కేతావత్ శేఖర్ (14) పదవతరగతి చదువుతున్నాడు. మాఘ అమావాస్య పురస్కరించుకొని కుటుంబీకులతో పూజలు చేసేందుకు వచ్చారు. పుణ్య స్థానాలు చేసేందుకు వెళ్లగా వాగులో జారిపడి మృతి చెందాడు.

ఒక్క గ్రామం సరే.. మిగతా గ్రామాల సంగతేంటీ?

- ఎంపిక చేసిన గ్రామాల్లోని లబ్దిదారులకే పథకాల అమలు
- మిగతా గ్రామాలకు సంబంధించి అధికారుల దగ్గర లేని సమాధానం
- అక్కడ సైతం రైతుభరోసా డబ్బులు మాత్రమే జమ.. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాడే లేదు
- మండిపడుతున్న లబ్దిదారులు

నవతెలంగాణ-నిజాంసాగర్/జుక్కల్

నాలుగు పథకాలు అంటూ ప్రభుత్వం చేసి అర్భాటం అంతా ఇంత కాదు. ఇక సంక్షేమ పథకాలు దరి చేరినట్టే.. అంటూ ఊదరగొట్టి గ్రామ వార్డు సభలు పెట్టి లబ్దిదారులంటూ పేర్లు చదివారు. ఇక నాలుగు పథకాలు వచ్చుడు ఖాయమైనట్టే అని నమ్మించారు. గ్రామసభలు తర్వాత గణతంత్ర దినోత్సవం నాడు మండలానికి ఓ గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు పథకాల అమలును లాంఛనంగా ప్రారంభించారు. పథకాలు మంజూరైనట్టు లబ్దిదారులకు పేరు రాసిన పేపర్‌లు సైతం అందజేశారు. ఇక రేషన్ కార్డు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు కూలీ భరోసా వచ్చినట్టే అని అందరూ భావించారు. కానీ ఇదంతా జరిగి ఐదురోజులవుతున్నా పథకాల అతీగతీ లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లోని లబ్దిదారుల కు రైతుభరోసా నిధులు వేయగా.. మిగతా గ్రామాల వారికి ఇప్పటికీ డబ్బులు పడలేదు. ఇక రేషన్ కార్డులు మంజూరు ఇచ్చినా ఇప్పటికీ నెంబర్ కేటాయించలేదు. ఇందిరమ్మ ఇళ్ల జాడలేదు. రైతు కూలీ భరోసా కాగితాల్లోని లెక్కల్లోనే ఉంది. ఇంత దానికి కోసం గ్రామ వార్డు సభలు అంటూ మరోసారి దరఖాస్తులు చేసుకోవాలంటూ ఊదరగొట్టి ఆ జిరాక్సులు, ఈ జిరాక్సులు అంటూ ముప్పతిప్పలు పెట్టారని ప్రజలు మండిపడు తున్నారు.



నిజాంసాగర్ : లబ్దిదారులకు పథకాల మంజూరు పత్రాలు అందజేత

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు మండలానికి ఒకే గ్రామానికి ఇవ్వడం పట్ల మిగతా మండలంలోని గ్రామాలలోని ప్రజల నుంచి అసంతృప్తి నెలకొంటుంది. ఆ ఒక్క గ్రామంలో సైతం కేవలం రైతుభరోసా నిధులు వేయడం గమనార్హం. నిజాంసాగర్ మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా పైలెట్ ప్రాజెక్టు కింద సుల్తాన్ నగర్ గ్రామం ఎంపిక అయ్యింది. మండలంలో మొత్తం 7054 మంది రైతులు ఉండగా అందులో నుంచి సుల్తాన్ నగర్ గ్రామానికి చెందిన 504 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా ఖాతాలలో జమ అయ్యాయి. మొత్తం నిధులు 5.68 కోట్ల రూపాయలు ఉండగా కేవలం 28 లక్షలు మాత్రమే సుల్తాన్ నగర్ గ్రామంలోని రైతుల ఖాతాలలో జమయ్యాయి. గత ప్రభుత్వం రైతులకు రైతుబంధు సాయం 10 రోజులలో అందిస్తే ఈ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామానికే అందించడం పట్ల మిగతా గ్రామాలలోని రైతుల నుంచి అసంతృప్తి నెలకొంటుంది. ఈ విషయంపై రైతులు అధికారులకు అడగగా ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సమాచారం లేదు కావున మేము ఇప్పుడే ఏం చెప్పలేమని అధికారులు అంటున్నారని రైతులు తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు పథకాలను అమలు చేస్తానని చెప్పి కేవలం ఒకే గ్రామానికి ఇవ్వడం పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొంటుంది. రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు సైతం మంజూరైనట్టు చెప్పినా.. వాటికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి వివరాలు అందజేయకపోవడం గమనార్హం.

రైతు భరోసా ఇంకెన్నడు..?

ఎదురుచూస్తున్న రైతులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని 29 గ్రామపంచాయతీల ప్రజలు, రైతులు మాకు సంక్షేమ పథకాలు, రైతు భరోసా డబ్బులు ఖాతాలలో ఎప్పుడు పడతాయో? వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సంక్షేమ పథకాలు మా వరకు వస్తాయో.. రావోనని ఆందోళన చెందుతున్నారు. సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం బంగారుపల్లి గ్రామాన్ని మొదటి విడతగా అధికారులు ఎంపిక చేశారు. ఎంపికైన లబ్దిదారులకు సర్టిఫికెట్‌లను ఎమ్మెల్యే చేతుల మీదుగా రెండు రోజుల క్రితం అందించారు.



ఫైల్

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

- కారు కేసులో రూ.12,500 తీసుకుంటుండగా పట్టుబడిన లింగంపేట్ ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కామారెడ్డి జిల్లా లింగంపేట్ ఎస్ఐ సుధాకర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడు. ఏసీబీ నిజామాబాద్ డీఎస్పీ శేఖర్‌గౌడ్ వివరాల ప్రకారం.. కారు అమ్మకం విషయంలో ఇద్దరి మధ్య తలెత్తిన వివాదంలో మధ్యవర్తిగా ఉన్న నిజామాబాద్ నగరానికి చెందిన శివ అనే వ్యక్తిని లింగంపేట్ పోలీసులు గత కొద్దీ రోజుల క్రితం అదుపులోకి తీసుకోని అతని వద్ద కారు బలవంతంగా లాక్కున్నారు. ఆ తర్వాత శివను లాకప్‌లో వేసిన ఎస్సై తీవ్ర పదజాలంతో తిట్టాడు.



పట్టుబడ్డ ఎస్ఐ

కేసులో ఇరికిస్తానని బెదిరించాడు. రూ.12500 డిమాండ్ చేయడంతో అడిగినంత ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. కానీ చేయని నేరానికి లాకప్ లో వేసి అవమానించారని రగిలి పోయిన శివ ఏసీబీ ని ఆశ్రయించారు. బుధవారం నిజామాబాద్ నగరంలోనే ఉన్న ఎస్సై వద్దకు వెళ్ళి నగదు ఇస్తుండగా ఏసీబీ రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. గతంలో లంచం తీసుకుంటూ లింగంపేట్ ఎస్ఐ బదిలీ కాగా.. అయన ప్లేస్‌లో బాధ్యతలు ఈస్వకరంచిన సుధాకర్ సైతం లంచం తీసుకుంటూ చిక్కడం గమనార్హం.

వైద్యులు అంకితభావంతో పనిచేయాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-వర్ని

వైద్య రంగాల పనితీరులో గణనీయమైన మార్పు కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పాత వర్ని లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబోరేటరీ రూమ్, ఇన్ పేషంట్ వార్డ్, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్ తదితర వాటిని పరిశీలించారు. డ్రగ్ స్టోర్ రూమ్ లోని మందుల నాణ్యత, వాటి కాలపరిమితిని చెక్ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అన్ని రకాల మందులు ఆసుపత్రిలోనే ఉచితంగా అందిస్తున్నారా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటిస్తూ, మెరుగైన సేవలు అందించాలన్నారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతరం కలెక్టర్ పాత వర్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, జ్యోతిబాపూలే గురుకులాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ , కిచెన్ లను తనిఖీ చేసి బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయల సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని నిర్వాహకులను ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థినులతో ఆంగ్లం సబ్జెక్టులోని పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలలో రాణించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. కాగా, ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తేగా, అదనపు తరగతి గదులను మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన కార్యదర్శి జాన్‌వెస్లీకి సన్మానం



జాన్‌వెస్లీని సన్మానించి స్వీటు తినిపిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీని.. పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శివర్గం ప్రతినిధులు సన్మానించారు. సంగారెడ్డిలో నాలుగు రోజులపాటు జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల అనంతరం రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జాన్ వెస్లీ ఎన్నిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టమన్నారు. సీపీఐ(ఎం)లో సమరశీల పోరాటాలు, మిలిటెంట్ ఉద్యమాలు నడపడంలో జాన్ వెస్లీ ముందుంటున్నారన్నారు. అటువంటి నాయకున్ని రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు రాష్ట్ర ప్రజానీకం తరపున ఉవ్వెత్తున ఉద్యమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తొండ సహకార సంఘం పాలకవర్గం రద్దు

నవతెలంగాణ-కోటగిరి(పోతంగల్)

కోటగిరి మండలంలోని ఎత్తొండ సహకార సంఘం పాలకవర్గం రద్దు చేస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అవినీతి, అక్రమాలు వెలుగు చూడడంతో, సరైన రికార్డులు నిర్వాణ లేకపోవడం వల్ల, ఆరుగురు అధికారులపై వేటు వేయినట్లు ఉన్నతాధికారులు తెలియ జేశారు. ఈ మేరకు ఎత్తొండ సహకార సంఘం కు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు.

రోడ్డు భద్రత పాటించండి

- విద్యార్థులకు వివరించిన ఏఎస్పి చైతన్యరెడ్డి



రోడ్డు భద్రతపై వివరిస్తున్న ఏఎస్పి చైతన్యరెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి పలు సూచనలు, రోడ్డుపై వెళ్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, మొదలగు విషయాలపై, మన జిల్లాలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల వీడియోలను విద్యార్థులకు చూపిస్తూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా నూర్జహాన్ ఎన్నికైయ్యారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగాయి. ఈ మహాసభల్లో భాగంగా 28వ తేదీన నూతన రాష్ట్ర కమిటీని రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మహాసభల్లో నిజామాబాద్ జిల్లా నుండి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కార్మిక సంఘం నాయకురాలు అయిన నూర్జహాన్‌ను రాష్ట్ర కమిటీ ఆహ్వానితురాలుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాసభ నిర్ణయాలలో భాగంగా జిల్లాలో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, పోరాటంతో పాటు సామాజిక ఉద్యమాలను, కార్మిక వర్గ సమస్యల పైన పోరాటాలను సరళీకరణ విధానాల వలన ప్రజల పైన పడుతున్న భారాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. తద్వారా జిల్లాలో మా అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మహాసభల్లో జిల్లా నుండి హాజరైన ప్రతినిధులు జిల్లా సమస్యలను చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీకి ఎన్నుకున్న ప్రతినిధులకు రాష్ట్ర నాయకత్వానికి తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శక్తి వంచన లేకుండా బాధ్యతగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.



వన్యప్రాణి మాంసం స్వాధీనం

- వ్యక్తిపై కేసు నమోదు
- గోప్యంగా ఉంచిన అడవి అధికారులు
- పరారీలో నిందితుడు.. సహకరించిన ఓ మాజీ ప్రజాప్రతినిధి

నవతెలంగాణ-రామారెడ్డి

వన్యప్రాణులను వేటాడిన వ్యక్తి ఇంట్లో మాంసం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కన్నాపూర్ తండాకు చెందిన గూగులోత్ పరశురాం చుక్కల దుప్పి మాంసాన్ని ఇంట్లో ఫ్రిడ్జ్‌లో, కాళ్లను స్నానాల గదిలో అడవి అధికారులు సోమవారం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నర్సరీ పై దాడి చేసి విద్యుత్ మీటర్, పైప్ లైన్, రూమ్ తలపులను ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో అడవి అధికారులు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై విజయ్ కేసు నమోదు చేశారు. ఇంత తతంగం జరిగినా అడవి అధికారులు వివరాలు తెలియకుండా గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న దుప్పి మాంసం

మండలంలో ఎలాంటి ఘటనలు జరిగినా అటవీ అధికారులు గోప్యంగా ఉంచడంలో అంతర్యం ఏంటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మండలంలో వన్యప్రాణులు తరుచూ వేటగాళ్ల ఉచ్చుకు బలవుతూనే ఉన్నాయి. వణ్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలుంటాయనే విషయంపై అవగాహన కల్పించి, చర్యలు తీసుకోవలసిన అధికారులు.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం డటంతో మండలంలో తరచుగా ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో వన్యప్రాణుల వేటకు వెళ్లి రెడ్డి పేట పరసరా ప్రాంతంలో గుట్టలో రాళ్ల మధ్యన రెడ్డి పేట గ్రామానికి చెందిన షాడ రాజు చిక్కిన ఘటన రాష్ట్రంలో సంచలనాన్ని సృష్టించింది. అయినా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్న వైనాలు తరుచూ చోటు చేసుకుంటు న్నాయి. కాగా దుప్పిని వేటాడిన నిందితుడు పరుశురాం ప్రస్తుతం పరారీలో ఉండటంతో అతని పట్టుకోవడానికి అడవి అధికారులు ముమ్మర గాలింపు చర్యలను చేపట్టారు. కాగా సదరు నిందితుడి పరారీకి ఓ మాజీ ప్రజాప్రతినిధి సహకరంచినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై సెక్షన్ ఆఫీసర్ జయశ్రీని వివరణ కోరగా.. తీవ్ర పని భారంతో మీడియాకు వెల్లడించలేకపోయామని సమాధానాన్ని ఇవ్వడం గమనార్హం.

దళారులకు అమ్మి మోసపోవద్దు

- కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మదనమోహన్‌రావు

నవతెలంగాణ-తాడ్వాయి

పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రపాడు గ్రామంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కందులు క్వింటాలుకు 7550 రూపాయలు రేటుతో ఉన్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నర్సింలు, పార్టీ మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ మద్ది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ నాయకులు తిప్పారం మోహన్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సంతాజి గారి సుధాకర్ రావు, మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, లక్ష్మణ చారి, గైని శివాజీ, గైని రాజలింగం, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పీఎంపి ఇచ్చిన అబార్షన్‌కిట్‌తో తీవ్ర రక్తస్రావంతో యువతి మృతి

- పీఎంపీ హరికృష్ణ అరెస్టు



పీఎంపీ వైద్యుడిని అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎటువంటి లైసెన్స్ లేకుండా వైద్య వృతిని నిర్వహిస్తూ యువతి మృతికి కారణమైన పీఎంపీ డా.హరి కృష్ణ చారి అనే వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి తెలియజేశారు. అవాంచిత గర్భం తొలగించుకునేందుకు అన్‌వాంటెడ్ కిట్ ఇవ్వడంతో మహిళకు తీవ్ర రక్తస్రావమై మృతిచెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మెండోరా మండలం సావెల్‌కు చెందిన పీఎంపీ హరికృష్ణను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుండి ప్రథమ చికత్స కిట్, మందులు, స్వాదిన పరచుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాక్లూర్ మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన యువతికి, మెండోరా మండలం సావెల్ గ్రామానికి చెందిన ఓ యువకునితో పరిచయం ఏర్పడింది. పరిచయం చివరకు ప్రేమగా మారింది. ఇద్దరి మధ్యలో సన్నిహిత్యం కారణంగా ఆమె గర్భం దాల్చగా.. తొలగించు కోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ నెల 4 వ తేదీన యువకుని తన గ్రామానికి చెందిన పీఎంపీ డాక్టర్ హరీ కృష్ణ చారిని సంప్రదించి విషయం చెప్పగా అతను ఫోన్ ద్వారా సలహా ఇచ్చి గర్భస్రావానికి అన్‌వాంటెడ్ కిట్ మాత్రలు ఇచ్చాడు. 3 రోజుల తర్వాత 7వ తేదీన రాత్రి ఆమె కడుపు నొప్పి, బ్లీడింగ్ రాగా గర్భ స్రావం జరిగినది. తర్వాత అదే రోజు రాత్రి అట్టి యువతిని ఆమె తల్లికి సమాచారం అందించడంతో హుటాహుటిన నిజామాబాదు లోని ప్రైవేట్ అస్పత్రికి తీసుకొని వెళ్ళింది. అక్కడ డాక్టర్స్ అమెకు గర్భ స్రావం జరిగినది అని, కిడ్నీ, లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని అని చెప్పగా మెరుగైన చికిత్స కోసం 10వ తేదీన హైదరాబాద్ తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో యువతి మృతి చెందినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది విచారణ చేపట్టి యువతి మృతికి కారకులైన యువకుడు వివేక్, పీఎంపీ డాక్టర్ హరి కృష్ణ చారి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకటరెడ్డి తెలిపారు.

వైద్యాధికారులకే దబాయింపు

- పీఎంపీ క్లినిక్‌ను తనిఖీ చేసిన వైద్యాధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

పీఎంపీ క్లినిక్‌లో పరిధికి మించి వైద్య చికిత్సలు నిర్వహిస్తూ, పిల్లలు పుట్టేందుకు మందులు ఇస్తున్న నవతెలంగాణలో కథనం ప్రచురించడంతో వైద్యాధికారులు ఎట్టకేలకు స్పందించారు. బుధవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండ ఎక్స్ రోడ్లో గాల శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. మండల వైద్యాధికారి ఆదర్శ్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు తనిఖీ చేయడానికి వెళ్ళగా అక్కడికి పిఎంపి, ఆర్ఎంపీల అసోసియేషన్ అధ్యక్షున్ని పిలిపించుకొని మాట్లాడించినట్లు సమాచారం.

ఇక్కడ పీఎంపి, ఆర్ఎంపీలు తాము ఎలాంటి వైద్యం చేయడం లేదని కేవలం తలనొప్పి, జ్వరం వస్తే వాటికి మందలు మాత్రమే ఇస్తున్నామని మాకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఉండవని చెప్పినట్టు దబాయించినట్టు తెలిసింది. సూదులు, గ్లూకోజ్‌లు పెట్టడం లేదని చెప్పడం గమనార్హం. అయితే అధికారులు తనిఖీలకు వెళ్తున్న సమాచారం ముందస్తుగా ఆయా క్లినిక్‌లకు వస్తుండటంతో అన్ని జాగ్రత్తలు పడుతున్నట్టు సమాచారం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం జనవరి 30, 2025 www.navatelangana.com

మధ్యాహ్న భోజన బియ్యం పరిశీలన



పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించే స్టాకును ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెంట్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురుగులు లేని బియ్యాన్ని విద్యార్థులకు అందించేలా మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే వాటిని శుభ్రం చేసి విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌కు సూచించారు.

తొలి కిరణాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో "తొలి కిరణాలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.కళాశాలలో చదివిన పూర్వవిద్యార్థిని వడ్ల శ్రీజ పుస్తకాన్ని రాసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.చంద్రిక,వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్. సుజాత ఎడపల్లి ఎం.ఈ.ఓ సాయిలు, విద్యార్థి తండ్రి గంగరాజు, చిన్ననాటి గురువు డాక్టర్ శారద హనుమాన్లు చేతుల మీదుగా పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.అతి చిన్న వయసులో పుస్తకం రాసి ముద్రించటం గొప్ప విషయమని శ్రీజని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

లాభదాయకం.. జీరో టిల్లేజి పద్ధతి

- యాసంగి వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న వేసుకోవచ్చు
- మండల వ్యవసాయాధికారి
- జీవవైవిధ్యం పెరుగుతదని వెల్లడి

నవతెలంగాణ-ఏర్గట్ల

రైతు ఆరుగాలం శ్రమించి, వివిధ పంటలపై ఎక్కువ పెట్టుబడి పెట్టి, పంట చేతికి వచ్చే సమయానికి నష్టాలు చవి చూస్తున్నాడు.పెట్టిన పెట్టుబడి రాక, అప్పుల్లో కూరుకుపోయి, ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం చేస్తే లాభం వస్తుంది అనేమాట అటుంచితే వ్యవసాయం చేయాలంటే పెట్టుబడులు పెట్టేందుకు గురి భయపడాల్సి వస్తోంది. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం భారం అవుతున్న వేళ మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన గంగ రాజేశ్వర్ వినూత్న ఆలోచనలతో భిన్నమైన సేద్య పద్ధతులకు శ్రీకారం చుట్టారు. జీరో టిల్లేజి (ఒక పంట కోసిన తర్వాత పొలం దున్నకుండా, ఖర్చు అనేది లేకుండా నేరుగా విత్తనం వేయడం)పద్ధతితో వరి మాగాణుల్లో వరికి బదులు మొక్కజొన్నను సాగుచేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. జీరో టిల్లేజి పద్ధతి ద్వారా పంట పెట్టుబడి ఖర్చు తక్కువగా ఉంటుందని, రైతుకు నికరలాభం



ఎక్కువగా వస్తుందని ఆయన అంటున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ... సాధారణంగా వర్షాకాలం వరి మాగాణుల్లో తిరిగి యాసంగి వరి సాగుచేయడం కొన్ని సంవత్సరాల నుండి వస్తున్న పద్ధతి అని, దానికి భిన్నంగా జీరో టిల్లేజి పద్ధతి ద్వారా ఈసారి మొక్కజొన్న పంటసాగుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. వర్షాకాలంలో వరి పంట పొలాల్లో నీటి యాజమాన్యం వేరే పంటలకు అనువు కాదు గనుక యసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే పంటలను సాగుచేద్దాం అన్న ఆలోచనతో మండల వ్యవసాయాధికారి వైష్ణవ్ సలహా మేరకు మొక్కజొన్న పంటను జీరో టిల్లేజి పద్ధతిలో సాగుచేస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల పెట్టుబడి సగానికి సగం తగ్గిందని, ప్రస్తుతం పొలంలో వరికి బదులు మొక్కజొన్న పంట వేశానని, నేరుగా విత్తనం వేయడం వల్ల ట్రాక్టర్‌తో దున్నే ఖర్చు, నారుమడి ఖర్చు తగ్గిందని అన్నారు. వరితో పోల్చుకున్నప్పుడు మొక్కజొన్న తక్కువ రోజుల పంట అని, సమయంతో పాటు, నీరు కూడా ఆదా అవుతుందని అన్నారు. జీరో టిల్లేజి పద్ధతి సాగులో కలుపు యాజమాన్యం ఒక్కటి జాగ్రత్తగా చేసుకోగలిగితే రైతుకు మంచి లాభదాయకంగా ఉంటుందని యువ రైతు గంగ రాజేశ్వర్ తెలిపారు.

మట్టిలో జీవవైవిధ్యం పెరుగుతుంది



వర్షాకాలం వరి తర్వాత జీరో టిల్లేజి పద్ధతి ద్వారా మొక్కజొన్న పంట సాగు అనేది మన రాష్ట్రంతో సహా అనేక రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందింది. ఈ పద్ధతి ద్వారా మట్టి లో జీవ వైవిధ్యం, సూక్ష్మజీవుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, నేల కోత అరికట్టడమే గాక తక్కువ రోజుల్లో పంట చేతికి వస్తుందని, కూలీల ఖర్చు ఆదాచేసుకోవచ్చని అన్నారు. పంటల సాగు విషయంలో ఇలాంటి కొత్త ఆలోచనలు ఉన్న రైతులు, తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మండల వ్యవసాయాధికారిని గాని మండల విస్తీర్ణాధికారులను సంప్రదిస్తే సరిపోతుందని అన్నారు.

ఏర్గట్ల మండల వ్యవసాయాధికారి వైష్ణవ్

చెరువు లీకేజీ పరిశీలన

- ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు



చెరువును పరిశీలిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో ఉన్న పెద్ద చెరువు నీళ్ల లీకేజ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇందల్ వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం ఇరిగేషన్ శాఖ అధికారులను ఇందల్‌వాయి చెరువును ఇంజనీర్ భానుప్రకాష్, డిఈ ప్రేమ్ కుమార్, ఎఈ మాధురి గ్రామస్తులతో కలిసి సందర్శించారు. చెరువు లీకేజ్ పూర్తి చేయడానికి అవసరమైన ఎష్టిమేట్ వేసి నివేదిక అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు మోత్కూరి నవీన్ గౌడ్ తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి సమస్యను పరిశీలించాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కి ఇందల్ వాయి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వారి వెంటగోపి, సోసైటి మాజీ చైర్మన్ మొచ్చగోపాల్, వీఆర్ఏ తలారి రమేష్, చెక్ పవర్ ఎర్రోళ్ల సాయిలు ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



క్రికెట్ ఆడి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్‌ను సోమవారం ప్రారంభం కాగా బుధవారం మూడవరోజు (నాకౌట్) మ్యాచ్‌లను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. హాస్పిటల్ ఎండీ సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ లీగ్ ఏర్పాటు చేయగా 24 టీంలు పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ సందర్భంగా టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. వెల్నెస్ హాస్పిటల్ తరపున డాక్టర్ భూపతిరెడ్డికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, అశోక్, విపుల్ గౌడ్, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మేరు భవనం, స్థలం కోసం వినతి..

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో మేరు భవనం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని మేరుకులస్తులు బుధవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం సభ్యులు మాట్లాడుతూ.. 60 కుటుంబాలు కలుపుకొని మండలంలో సంఘం ఏర్పాటు చేశామన్నారు. మేరు సంఘం సమావేశాలు జరుపుకునేందుకు స్థలం లేనందున స్థలం కేటాయించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇందల్వాయి మేర సంఘం అధ్యక్షులు కోటూరు స్వామి, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, కోశాధికారి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ బట్టు రాజేశ్వర్



దివ్యాంగ పిల్లలకు ఫియోతెరపి చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బాల్కొండ

కిసాన్‌నగర్‌లోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపు బుధవారం నిర్వహించారు. దివ్యాంగ పిల్లలకు ప్రతి బుధవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించనున్నట్టు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. తల్లిదండ్రులు దివ్యంగ పిల్లల కోసం ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగించుకోవాలని ఎంఈఓ కోరారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రతి సంవత్సరం సర్వే ద్వారా గుర్తించి వారికి చదువుతోపాటు వారంలో ఒకరోజు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపును నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. డాక్టర్ అరుణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలతో చిన్నపాటి వ్యాయామాలు చేయిస్తే చాలావరకు అంగవైకల్యం నయం చేయవచ్చునని సూచించారు. సందర్భంగా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్స్ ద్వారా తల్లిదండ్రుల కన్నా మిన్నగా చిన్నారులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన చేస్తున్నటువంటి రాజనర్సయను ప్రత్యేకంగ అభినందించారు. కార్యక్రమంలో రిసోర్స్ టీచర్ రాజనర్సయ్య, ఫిజియోథెరపీ డాక్టర్ అరుణ, సిజివి శోభా తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి సంగమంలో మౌని అమావాస్య స్నానాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో మౌని అమావాస్యని పురస్కరించుకొని భక్తులు స్నానాలను ఆచరించారు. కుంభమేళకు వెళ్లలేని వారు త్రివేణి సంగమమైన కందకుర్తి గోదావరిలో పుణ్య స్నానాలను ఆచరించాలన్న తలంపుతో అత్యధిక సంఖ్యలో విచ్చేశారు. అనంతరం ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తులు మహా హారతిలో పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మెండోర

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన సాదుల శ్రీనివాస్ అనే వ్యక్తికి ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు. బుధవారం కేసు విచారణలో భాగంగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సాదుల శ్రీనివాస్‌కు రెండు రోజుల జైలు శిక్షను ఖరారు చేసినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కమ్మరపల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సాదుల శ్రీనివాస్‌కు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాలు, కొన్నిసార్లు జైలు శిక్ష కూడా విధిస్తారని తెలిపారు.

మెండోర :డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అయిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు. మండలంలోని వెల్గటూర్ గ్రామానికి చెందిన చల్ల చంద్ర శేఖర్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు. స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఆయనను బుధవారం రోజున ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు.

రైతు వ్యతిరేక మోడీ సర్కార్‌ను నిలదీయాలి

- అఖిల భారత ఐక్య రైతు సంఘం

నవతెలంగాణ-ఆర్మూర్

రైతు వ్యతిరేక మోడీ సర్కారుపై పోరాటం చేస్తూ నిలదీయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవనం లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, కార్యదర్శి దేవారం మాట్లాడుతూ.. ఈనెల 24, 25 సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో జాతీయ కమిటీ తీర్మానాలు. చేసినట్టు తెలిపారు. రైతు వ్యతిరేకి మోడీ సర్కార్కు వ్యతిరేకంగా పోరాడుదాం ఏకగ్రీవ తీర్మానాన్ని చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి 12 రాష్ట్రాల నుంచి 165 మంది ప్రతిని ధులు సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు రాకేష్ తికాయత్. రేవుల వెంకయ్య. అన్నన్ మొల్ల. సత్య వన్.. కెచ్చేల రంగయ్య.. జోగేంద్ర దాసిరామ్. నర్మదా బచావో నాయకురాలు. మేధాపాట్కర్. దర్శన్ పాల్. తదితరులు పాల్గొన్నారని చెప్పారు. 13 మాసాలు 750 మంది రైతుల ప్రాణ త్యాగాలతో జరిగిన ఉద్యమం సందర్భంగా ఉద్యమాన్ని విరమింప చేయడానికి 9 డిసెంబర్ 2021న రాతపూర్వక హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాట ఇచ్చినట్లే ఇచ్చి దొడ్డి దారిన తిరిగి మూడు నల్ల చట్టాలను మరో రూపంలో అంటే నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకువ చ్చి రైతులను నిండా ముంచి కార్పొరేట్ శక్తులైన ఆదానీ అంబానీలకు ఊడిగం చేయడానికి బలమైన ప్రయత్నం మోడీ చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. అన్ని రాష్ట్రాల్లో నూతన మార్కెట్ వ్యవసాయ విధా నాన్ని అసెంబ్లీలలో తిరస్కరించే విధంగా ఒత్తిడి తేవాలని రాతపూర్వక హామీలను అమలు చేయించుకోవడానికి. మార్చి 5 నుండి 23వరకు భగత్ సింగ్ వర్ధంతి వరకు రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాన్ని



చేయాలని పిలుపుని చ్చినట్టు తెలిపారు. రైతు భరోసా 7500 ఎకరానా వేస్తానని హామీ ఇచ్చి రబీపంటకు ఎగనామం పెట్టి, ఎకరాన 6000 వేస్తున్నట్లుగా ప్రకటించి మండలానికి ఒక ఊర్లో వేయడం స్థానిక ఎన్నికల స్టంట్ అని గుర్తు చేశారు. హామీ ఇచ్చినట్లుగా ఎకరానా 7500 రబీ పంటతో సహా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ 500 రూపాయలు ఎకరానికి చెప్పి ఒక సన్న వరికి మాత్రమే అది కొద్ది మందికే ఇచ్చి ప్రైవేటు వారికి అమ్ముకున్న వారికి ఇవ్వలేదని అన్నారు. పసుపు పంటకు ఎకరాన వెయ్యి రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభు త్వం ఇవ్వాలని, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్లో సిండి కేట్ వ్యాపారులు కృత్రిమంగా ధర తగ్గిస్తూ వస్తున్నారని, ధర పెంచకూడదని వారు తీర్మానం కూడా చేశారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ ఉండాల్సింది పోయి నిర్లక్ష్య వైఖరితో ఉంటుందని విమర్శించారు. పసుపునకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు 15వేల రూపాయల ధర పడే విధంగా బోనసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు సారా సురేష్ మాట్లాడారు. పసుపు మార్కెట్లో జరుగుతున్న మోసాలను రైతులు అర్థం చేసుకొని ఐక్యంగా పోరాడాలని.. రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ కోసం ఐక్య ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యు. రాజన్న , గంగాధర్, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి యువగర్జన సభను జయప్రదం చేయండి

- నుడా చైర్మన్ కేశవేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన వాల్ పోస్టర్ ను మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని పాత మున్సిపల్‌లోని నుడా చైర్మన్ కార్యాలయంలో నుడా చైర్మన్ కేశ వేణు ఆవిష్కరించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట నడుద్దాం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధిద్దాం అనే నినాదంతో ఈ సభను ఏర్పాటు చేసినట్టు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ తెలిపారు. 30 సంవత్సరాల మాదిగల పోరాటానికి ఆగస్టు 1న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు అనుకూలంగా రావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్ కల్పించి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణచేసి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాదిగ విద్యార్థి యువగర్జన సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు రాజ్ గగన్ మాదిగ, ఆర్మూర్ ఇంచార్జ్ దేవయ్య మాదిగ, గైక్వాడ్ గంగాధర్, సాయి కాంబ్లె, శంకర్ మాదిగ, హరీష్ మాదిగ, సురేష్ మాదిగ మాదిగ మహిళా విభాగం అధ్యక్షురాలు బాయికాడి లత తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు..జర్నలిస్టు మల్లెపూల నరేందర్

- నుడా చైర్మన్ కేశవేణు
- క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర కుమార్ నిబద్ధతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది నేటితరం జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచారని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు మల్లెపూలు నరేంద్ర కుమార్ 34 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి స్నేహశీలి 1991 జనవరి 29న ముదక్ పల్లి వద్ద పోలీస్ నక్సలైట్ల ఎదురుకాల్పుల్లో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ఉండి వార్తలను రాసేవారని అన్నారు. గ్రామీణ విలేకరిగా పని చేస్తూ ఆ ప్రాంతాల్లో ప్రభుత్వం స్పందించే రీతిలో ప్రజల సమస్యలను కండ్లకు కట్టినట్లు కథనాలు రాసేవారని అన్నారు. న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి పోలీస్ నక్సలైట్ల మధ్య జరిగిన ఎదురు కాల్పులు మృతిచెందడం బాధాకరమన్నారు. 34 సంవత్సరాలుగా ఆయన పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం బహుశా ఎక్కడ లేదని అన్నారు. జర్నలిస్టులను కష్ట కాలంలో ఆదుకోవడానికి ఏర్పాటుచేసిన వెల్ఫేర్ కమిటీకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మరో అతిథి బాపూజీ వచనాలయం కమిటీ చైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ.. జర్నలిస్టుగా నరేందర్ గుర్తింపు పొంది అనతి కాలంలోనే మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అందరితో మంచి స్నేహం కలిగి ఉన్న నరేందర్ కవిగా రచనలు కూడా చేశారని గుర్తు చేశారు. బాపూజీ వచనాలయంలో కమిటీలో ఐదుగురికి చోటు కల్పిస్తామని, ప్రెస్ క్లబ్ నుంచి పేర్లు అందజేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ మాట్లాడుతూ.. నరేంద్ర సోదరులను అభినందించారు. ప్రజాగళం పత్రిక సీఈవో కొక్కు రవికుమార్ ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. అనంతరం బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శేఖర్, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, స్పోర్ట్స్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు సాంబయ్య, కన్వీనర్ మల్లెపూల నరసయ్య, టీయు డబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షుడు రజినికాంత్, ఉపాధ్యక్షుడు బాలు కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే, సీనియర్ పాత్రికేయులు పాకాల నరసింహులు, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న నుడా చైర్మన్ కేశవేణు

నేడు యాంటీ రేబీస్ టీకా అవగాహన శిబిరం



నవతెలంగాణ-ఆర్మూర్

నేడు పట్టణంలోని ఏరియా వెటర్నరీ హాస్పిటల్‌లో యాంటీ రేబీస్ టీకా అవగాహన శిబిరం నిర్వహి స్తున్నట్టు వెటర్నరీ వైద్యులు జియా యుద్దీన్ బుధవారం తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు, జంతు ప్రేమికులందరూ హాజరై జంతువుల నిర్వహణకు సంబంధించిన నియమాల గురించి స్వయంగా తెలుసుకోవాలని కోరారు.

అన్ని గ్రామాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- బీఆర్ఎస్

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిన్న గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపికచేస్తూ పథకాలను అందించడం సరికాదని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి ఆయేషాఫాతిమా బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెంజల్ మండలంలోని నీల పేపర్ మిల్, ఎడపల్లి మండలంలోని జైతాపూర్, సాలూరా మండలంలోని తగ్గెల్లి, బోధన్ మండలంలోని లంగ్డాపూర్, నవీపేట్ మండలంలోని సిరాన్ పల్లి గ్రామాలని ఎంపిక చేశారని పేర్కొన్నారు. జిల్లాలో అధికార ప్రొటోకాల్ పొందుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిన్న గ్రామాలనే ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ అధికారాలు ఆయనకు తెలిసి ఎంపిక చేశారా.. తెలియకుండ ఎంపిక చేశారో తెలియదని అన్నారు. అన్ని గ్రామాలకు పథకాలు అమలు చేస్తారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సంవత్సరం గడిచిన కూడా అమలు చేయకపోగా ఇప్పుడు మండలానికి ఒక్క గ్రామం అని పైలెట్ గ్రామాలు అని కొత్త రాగం అందుకోవడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ గ్రామాలకైనా పూర్తి స్థాయిలో అన్ని పథకాలను ఎంపిక చేయాలని కోరారు.

బాధితులకు ఫోన్లు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు (05) మొబైల్ ఫోన్లను బుధవారం అందజేసినట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు. ఆదర్శ్, సురేష్, ఏడుకొండలు, ఆనంద్, సాయికృష్ణ అందజేసినట్టు తెలిపారు.

గాంధీ గంజ్‌ను ప్రైవేటు వ్యాపారస్తులకు కేటాయించొద్దు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గాంధీ గంజ్ ను ప్రైవేటు వ్యాపారస్తులకు కేటాయించొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని గాంధీ గంజ్ కూరగాయల మార్కెట్లో గతంలో హెూల్సేల్, రిటైల్ పద్ధతిలో రైతుల దగ్గర కూరగాయలు కొని ప్రజలకు సరసమైన ధరలకు అందించటానికి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కూరగాయలు విక్రయించే వర్తకులకు మార్కెట్ ద్వారా లైసెన్స్ లు కేటాయించి వర్తకాలు జరగపటానికి అనుమతించారని తెలిపారు. కానీ గత ప్రభుత్వం హెూల్సేల్ వారికి లైసెన్స్ ఇస్తూ, రిటైల్ వార్తకులకు అద్దెలు వసూలు చేయడానికి నిర్ణయించారని, 2021 నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ కి, మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శికి, గత పాలకవర్గానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన అద్దెపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేసి వీరు వర్తకాలు నిర్వహిస్తున్న షెడ్డులను బంగారు వర్తకులకు గతంలో కేటాయించారన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ అంటే రైతులకు రైతులు పండించిన పంటలను విక్రయించే విక్రయదారులకు మాత్రమే వర్తిస్తుందని, కానీ ప్రస్తుత పాలకవర్గం దానికి భిన్నంగా బంగారు వర్తకులకు వ్యవసాయానికి సంబంధం లేని వ్యాపారస్తులకు కొమ్ముకాస్తూ కాసులకు కక్కుర్తి పడి బయట వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారని వాటిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నామన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చిన చైర్మన్ గారు పాలకవర్గం మార్కెట్ యార్డు నిబంధనావలి ప్రకారం రైతులు, రైతు ఉత్పత్తులు అమ్మే కార్మికులకు మాత్రమే మార్కెట్ యార్డు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేయాలని, రాష్ట్రంలోని ఇతర మార్కెట్ల వలె రిటైల్ వార్తకులకు అద్దెను నిర్ణయించి అమలు చేయాలని అద్దెలు చెల్లించడానికి కార్మికుల సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ రిటైల్ వార్తకుల సంఘం అధ్యక్షులు బొమ్మ లింగం, కార్యదర్శి ప్రసాద్, నాయకులు చింతలసత్యనారాయణ, గోవర్ధన్, వందన ,సాయిలు, సలీం, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో న్యాయ చైతన్య సదస్సు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి లోగల వృద్ధాశ్రమం ను సందర్శించి న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వృద్ధుల ఆరోగ్యం, పెన్షన్స్ గురించి ఆరా తీశారు. పెన్షన్ రాని వారికి వచ్చేలా ఆయా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సౌకర్యాలు అడిగి తెలుసుకు న్నారు. నిరాదారణకు గురవుతున్న తల్లి దండ్రులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా పరిష్కారం కోసం న్యాయపరమైన చట్టాల గురించి వివరించారు. పరిసర ప్రాంతాలు తనిఖీ చేసారు. తదనంతరం పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి డిప్యూటీ చీఫ్ లీగల్ మోహన్ రావు , అసిస్టెంట్ లీగల్ శ్రీనివాస్, డి ఎల్ ఎస్ ఏ, ఎల్ ఈ డి సి ఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)

పోషకాహార లోపం ఉన్న పిల్లల ఆరోగ్య అభివృద్ధిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారన్న విషయాన్ని హైదరాబాద్‌కు చెందిన యూనిసెఫ్ ప్రతినిధులు బివి సుబ్బారెడ్డి పరిశీలించారు. వయసుకు తగ్గ ఆరోగ్య విషయాలు, అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారి పిల్లల వివరాలు నమోదు చేసి పౌష్టికాహారాన్ని పెంచే విధంగా చిన్నారుల తల్లిదండ్రులకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారని అంగన్వాడీ టీచర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు సరైన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని, చిరు తినుబండారాలను దూరంగా ఉండే విధంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని యూనిసెఫ్ ప్రతినిధులు అంగన్వాడి టీచర్లకు, చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సిసి శ్రీ శ్రీనివాస్, వివో ఏ అన్నపూర్ణ, శ్యామల, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో మాఘమా అమావాస్య సందడి


నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని దగ్గి గ్రామంలో ప్రతి సంవత్సరం మాఘమ అమావాస్య సందర్భంగా ప్రభు స్వామి జాతర నిర్వహిస్తారు. మాఘమా అమావాస్య సందర్భంగా దగ్గి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ప్రభు స్వామి ఆలయం వద్ద గుండంలో స్నానాలు చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఆలయ కమిటీ గ్రామ ప్రజలు నిర్వహిస్తారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రామారెడ్డి : మండలంలోని మద్దికుంటలో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మాఘమా అమావాస్యను బుధవారం నిర్వహించారు. భక్తులు పుష్కరిణిలో స్నానాన్ని ఆచరించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. కామారెడ్డి నుంచి దేవస్థానం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజరి లచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



రామారెడ్డి : మద్దికుంట ఆలయంలో బారులు తీరిన భక్తులు



తాద్వాయి : భీమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

లింగంపేట్ : మండలంలోని గ్రామ సమీపంలోని పెద్ద వాగు వద్ద మల్లికార్జున శివాలయంలో మాఘమా అమావాస్య సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మ్యాడం వెంకటలక్ష్మి రవికుమార్ గుప్తాలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

తాద్వాయి : భీమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. బుధవారం భీమేశ్వరాలయంలో జరిగిన మాఘమా అమావాస్య ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న నీటి ఎద్దడి తీర్చేందుకు బోర్ బావి వేయించేందుకు నిధులు కేటాయిసామన్నారు. ప్రాంగణంలో వంటగది నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యం కోసం కామారెడ్డి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, రాజేశ్వరరావు పంతులు, సంజీవరెడ్డి, కృష్ణమూర్తి, మైపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి, గైని శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో అభ్యుదయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని అభ్యుదయ పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, చెస్, వ్యాసరచన, ఉపన్యాస, పోటీలలో ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపల్ విఠల్ తెలిపారు. జుక్కల్‌లో నిర్వహించిన పోటీల్లో మొదటి, రెండో బహుమతులు గెలుచుకున్నట్టు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ వినోద్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఆర్‌డీ పరేడ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఆర్కే క్యాడెట్



నవతెలంగాణ-కామారెడ్డి

ఆర్కే డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడేట్ శ్రీకాంత్ రాష్ట్రం తరపున రిపబ్లిక్ డే సందర్భంగా జరిగే ఆర్‌డి పరేడ్కు ఎంపికైన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆదివారం ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొన్న శ్రీకాంత్, తదుపరి జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి కి ఏపి, తెలంగాణ ఎన్ సి సి బృందం తరపున గౌరవ వందనం సమర్పించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యార్థి పాల్గొనడం పట్ల ఆర్కే సీఈవో జైపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యా ఉద్యోగాలలోనే కాకుండా ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ లో ఆర్కే విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సిఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్, గోవర్ధన్, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, ఎన్సిసి ఆఫీసర్ దినేష్, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

సబ్సిడీ పొందిన రైతులు హాజరుకావాలి

- ఎఫ్‌పిఓ చైర్మన్ చాట్ల గోపాల్ పిలుపు



నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 31న ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని ఎఫ్‌పిఓ కార్యాలయంలో నిర్వహించే విత్తనాశుద్ధి అవగాహన సదస్సుకు ఇటీవల శనగ విత్తనాలు సబ్సిడీ పొందిన రైతులు మాత్రమే హాజరుకావాలని ఎఫ్‌పిఓ చైర్మన్ చాట్ల గోపాల్ బుధవారం తెలిపారు.

వ్యవసాయ రైతులు విత్తనాలు ఏ రకంగా ఉంచాలనే దానిపై విత్తన శుద్ధి అవగాహన కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు. రైతులకు అవగాహన కల్పించడానికి హైదరాబాదులోని నేషనల్ సీడ్ కంపెనీ వారు, మండల వ్యవసాయ అధికారి హాజరవుతారని తెలిపారు. శనగ విత్తనాలు సబ్సిడీ పొందిన రైతులంతా ఈ అవగాహన సదస్సు హాజరై విత్తన శుద్ధిపట్ల తెలుసుకోవాలని కోరారు.

పోక్సో కేసులో ఐదేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో) లో నేరస్తుడు అయిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా(54)కు ఐదేండ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ సింధుశర్మ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం దేవనిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికపై 2020 సెప్టెంబర్ 27 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై కామారెడ్డి మండలం, రాజీవ్ గృహ కల్ప వద్దూరు చెందిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి మాదిరిగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు బీడీ కారుకనకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పింది. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి లక్ష్మీనారాయణ, సోమనాథం, , ఎస్ఐ జ్యోతి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్, ప్రస్తుత ఎస్ఐ రాజు , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ దేవి చంద్ లను అభినందించడం జరిగిందన్నారు.

8న మత్స్య మహిళల జాతీయ సదస్సు

- కరపత్రాలు ఆవిష్కరించిన గంగపుత్ర సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-గాంధారి

మత్స్య మహిళల జాతీయ సదస్సును ఫిబ్రవరి నెల రెండవ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మధు తెలిపారు. జిల్లాలోని గంగపుత్ర సంఘం కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని అన్నారు గాంధారి మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో కరపత్రా లను బుధవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య సంపద దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నదని తెలిపారు. మత్స్యకారులు కోట్లాది మంది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. 'మత్స్యవృత్తిలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నారు. చేపల ప్రాసెసింగ్, కట్టింగ్, శుభ్రం చేయటం, రొయ్య తలలు వలవడం హోల్‌సేల్, రిటైల్ చేపల వ్యాపారం, ప్రధానంగా చేపలు గంపల్లో నెత్తినమోస్తూ వీధి వీధి తిరుగుతూ ఫుట్ పాత్లపై అమ్ముతూ అనేక ఈసడింపులకు, వేధింపులకు గురవుతూ జీవిస్తున్నారు. దేశవ్యాప్తంగా మత్స్య మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందించడానికి హైదరాబాద్ నగరంలో 2025 ఫిబ్రవరి 8న మత్స్య మహిళల జాతీయ సదస్సు, ఫిబ్రవరి 9న మత్స్యకారుల జాతీయ స్థాయి సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నాము. దేశంలోనే మొట్టమొదటిసారిగా 2 రోజుల పాటు 300 మంది మత్స్యకారమహిళలతో జరగబోతున్న ఈ సదస్సుకు నగరంలో మత్స్యరంగానికి సంబంధించిన ప్రముఖులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమాలు జయప్రదానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని' కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మధు, నారాయణ, లక్ష్మణ్, సావిత్రి బాలయ్య, నాకయ్య, దుర్గయ్య, సంగయ్య, రాజు, పెంటయ్య, నాగయ్య, గంగయ్య, సాయికుమార్, స్వామి, సిద్దయ్య, సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరించిన గంగపుత్ర సంఘం ప్రతినిధులు

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయా అని పరిశీలించారు. వారి వాహనాల పైన జరిమానాలు ఉన్నాయ లేవా అని ఆన్‌లైన్‌లో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రామకృష్ణయ్య రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

బైక్ నడిపే వారు.. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న సమయంలో తలకు బలమైన గాయాలు తగులుతుండటంతో మృతిచెందుతు న్నారని.. హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలను కాపాడుకోవచ్చునిజిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల సంఖ్యను తగ్గించే లక్ష్యంతో, కళాబృందం ఆధ్వర్యంలో ఆర్‌టిఏ కామారెడ్డి ఆర్మూరు కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ఆర్జిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. హెల్మెట్ దారణ, సీట్ బెల్ట్ అవష్యకతను వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నాగిరెడ్డి పేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి విద్యార్థి తల్లితండ్రులుకు రహదారి నియమాలు చెప్పి వాటిని ఆచరణలో పెట్టేలా చూడాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ చేపడుతున్న రహదారి భద్రత అవగాహనా కార్యక్రమలను చూసి పలువురు ప్రజాప్రతినిధులు మరియు పౌరులు హర్షిస్తున్నారనీ జిల్లా రవాణాశాఖ అధికారుల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రవాణాధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఎనీమియా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ స్టేజి వద్ద గల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఎనీ మియ క్యాంప్ నిర్వహించినట్టు డాక్టర్ ఆస్మా ఆఫ్షన్ తెలిపారు క్యాంపులో ఈమోగ్లోబిన్ పరీక్షలు ప్రతి ఒక్కరికి నిర్వహించినట్లు అన్నారు మందులు కూడా వారు అందించినట్టు తెలిపారు శివేరా ఎనీమా విద్యార్థులను రెఫర్ టు అయ్యర్ సెంటర్కు ఇన్వెస్టిగేషన్ సెంటర్ కు పంపినట్లు తెలిపారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-తాద్వాయి

మండలంలోని సంతాయిపేట్ గ్రామ శివారులో గల భీమేశ్వరాలయంలో బుధవారం జరిగిన ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ప్రాంగణంలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, రవీందర్ , సాయి రెడ్డి, సంజీవరెడ్డి, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, ముదాం సాయిలు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన బొమ్మిడి రఘుపతి రెడ్డి ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో నిత్యవసర సరుకులతో పాటు నగదు కాలిపోవడంతో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ ప్రెసిడెంట్ చింతకుంట కిషన్ స్పందించి 50 కేజీల బియ్యం, రూ 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూళ్లో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-భిక్కనూర్



అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 35 వేల రూపాయల విలువగల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికి వాల్ పెయింటింగ్, టేబుల్, ఎంట్రెన్స్ గేట్, బోర్డు పెయింటింగ్ అలాగే ప్రతి విద్యార్థికి ఐడి కార్డ్ ఇచ్చినట్టు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించినందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అమ్మ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ల్యాబ్ శ్రీధర్, లింగం, రాజు, శ్రీకాంత్, ప్రేమ్ రాజ్, శ్రీధర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ జాతర



నవతెలంగాణ-డొంకేశ్వర్

మండలంలోని నికాల్ పూర్ గ్రామంలో ముత్యాలమ్మ (చిలుకల చిన్నమ్మ) జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గోదావరి జలాలను తీసుకొచ్చి గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. అలాగే గ్రామ దేవతల ఊరేగింపు డప్పు చప్పుల్లతో.. పోతరాజుల నృత్యాలు, విన్యాసాలతో వైభవంగా సాగింది. జాతరకు నికాల్‌పూర్ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యసూత్రాలను తెలుసుకోవాలి

నవతెలంగాణ-మద్నూర్


ఆరోగ్యసూత్రాలను తెలుసుకోవాలని,అన్ని సాధనాలలో శరీరమే మొదటిదని, శరీరం సౌష్ఠవమును పెంచుకోవాలని ప్రభుత్వ వైద్యశాల డా నాగార్జున అన్నారు. మద్నూరు గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆహ్లాదకర ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్, ప్రముఖ పద్యకవి బి. వెంకట్ మాట్లాడారు. ఆరోగ్యవం పట్ల ఎవరికి వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తపరీక్షల్లో హిమోగ్లోబిన్ తెలుస్తుందని అన్నారు.180 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్తపరీక్షలను వైద్యులు చేశారు . హిమోగ్లోబిన్ పెరగడానికి కావలసినటువంటి ఆహారమును తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ లావణ్య, ఆరోగ్య నర్సు శివకళ, సహాయ ప్రిన్సిపాల్ సుమన్ , ఉప సంక్షేమాధికారి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ నరహరి, ఉపాధ్యాయులు -బి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి వైద్య నిపుణులు రవీంద్ర పాటిల్ చికిత్సలు నిర్వహించారు. కంటి తీవ్ర సమస్యతో బాధపడుతున్న వారిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రి పంపించారు. వైద్యుల సూచన సలహాలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉపాధి ఉద్యోగులకు మూడు నెలలుగా అందని జీతాలు



ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఉపాధి ఉద్యోగులు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివ నగర్ మండలంలో గత మూడు నెలలుగా జీతాలు రావడంలేదని సదాశివనగర్ మండల ఉపాధి హామీ ఉద్యోగులు ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకు జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని పనులు చేస్తున్నామని ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని విజయవంతం చేయడం కోసం పండగలను కూడా లెక్క చేయకుండా పనిచేశామని తెలిపారు. జీతాలు రాకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయని, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయలేకపోతున్నామని, విధులలో పాల్గొనడానికి రవాణా ఖర్చులు కూడా కష్టతరమైందని ఆవేదన వ్యక్తంచేశారు

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఈ.శంకర్, పిఆర్‌టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు టి సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ఛాయ, గంగాధర్, మోహన్, ఉపాధ్యాయులు నాందేవ్, తాహెర్, భూమాయప్ప, చంద్రశేఖర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు మైదానం సిద్ధం



నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియం లో ఒక్క రోజు క్రీడా పోటీలకోసం క్రీడా మైదానంను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి తెలిపారు.. ప్రముఖ పారిశ్రామిక వేత్త, చిట్టాపూర్ వాస్తవ్యులు ఏనుగు దయనంద్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయలు ప్రసాద్, సంజీవ్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు నునుగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఏఈఈ ఆత్మహత్య

- పని ఒత్తిడితో మానసికంగా కుంగుబాటు
- ఉద్యోగంలో చేరి ఆరు నెలలు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

పనిఒత్తిడితో మానసిక కుంగిబాటుకు గురై మిషన్ భగీరథ ధర్పల్లి ఏఈఈ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందినట్టు ఎస్‌హెచ్‌ఓ మోహమ్మద్ షరీఫ్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న కత్తులపురం సాయి చరణ్ (25) ఆరు నెలల క్రితం నీటి పారుదల శాఖ లో ఏఈఈగా ఉద్యోగం పొందారు. ప్రస్తుతం ధర్పల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగంలో పని ఒత్తిడి చాలా ఉందని ఆయన తల్లిదండ్రులకు చెప్పి మానసికంగా బాధ పడుతుండే వాడు. ఈక్రమంలో ఈనెల 28న సాయి చరణ్ డ్యూటీకి వెళ్తున్నానని వెళ్లాడు. అదే రోజు మధ్యాహ్నం నడిపల్లి గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లో మృతి చెందినట్లు ఎస్ హెచ్‌ఓ తెలిపారు. మృతునికి ఇంకా వివాహం కాలేదు. మృతుడు పని ఒత్తిడితో మానసికంగా కుంగి పోయి, జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని అక్క తంగాళ్ల పల్లి హారిక ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఒలింపిక్ సంఘం ప్రతినిధులు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. 106 సర్వే నెంబర్‌లో గల 7 ఎకరాల 35 గుంటల భూమిని క్రీడా ప్రాంగణానికి కేటాయిండం పట్ల కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాత కలెక్టర్ మైదానం వద్ద గల పాత కలెక్టరెట్ బిల్డింగ్ స్థలాన్ని చదును చేసి క్రీడలకు అనుకూలంగా చదును చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దానికి సానుకూలంగా స్పందించి చదును చేయించడానికి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యాదర్శి బొబ్బిలి నర్సయ్య, చైర్మన్ అంద్యాల లింగన్న, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్తవస్థలం, వాసు, గాధరి సంజీవ్ రెడ్డి, మీసాల సుధాకర్ రావు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో దేవరదండు అమాస

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

దేవరదండు అమాస కార్యక్రమాన్ని మండల కేంద్రంలో బుధవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పోచంపాడు ప్రాజెక్టు వద్దకు వెళ్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గంగా జలాన్ని తీసుకువచ్చి గ్రామంలోని దేవతలకు జలాభిషేకం చేస్తూ గ్రామంలోని పెద్దమ్మ ఆలయం వద్ద నుంచి ఊరి చివరనగల పోచమ్మ ఆలయం వరకు గ్రామ దేవతలను ఊరేగింపుగా తీసుకొచ్చారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్


మండలంలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులతో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన కార్మికులను ఆదేశించారు. బియ్యంలో పురుగులు ఉంటే తొలగించి శుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. ప్రధానోపాధ్యాయులు సంయమనంతో వ్యవహరిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. పౌష్టికాహారమైన గుడ్డు, అరటి పళ్ళు, వారికి అందేలా చూడాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, నీలా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ .శంకర్, పిఆర్‌టియు మండల అధ్యక్ష కార్యదర్శులు టి సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, నరసింహారెడ్డి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, భోజనం ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందించాలి

నవతెలంగాణ-మెండోర

సోన్‌పేట్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సెక్రటరీ లోలం.శ్యామ్ సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి, చిన్న పిల్లలు ఎదుగుదలకు అందిస్తున్న పోషకాహారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతంతో పాటు ఇతర పౌష్టికాహారాన్ని అందిస్తూ పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సెంటర్ లో ఉండాలని సూచించారు. వారితో పాటు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై సంబురాలు



నవతెలంగాణ-మాక్లూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అమలు పరచడంతో గ్రామ రైతులు సంబురాలు చేసుకున్నారు. బుధ వారం మండలం లోని ముల్లంగి (బి) గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి చిత్రపటానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బురోల్ల అశోక్ ఆధ్వర్యంలో రైతులు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేస్తునందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఖాలిల్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్/నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ పోలీసులు కనిపించినప్పుడే హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని గుర్తొస్తుందన్నార. ట్రాఫిక్ నియమాలను అలవాటు చేసుకుని ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ చట్టాలు, నియమాలను పాటించకుంటే జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. తర్వాత డాక్టర్ ప్రకాష్ ఆర్థోపెడిక్ సర్జన్ యాక్సిడెంట్ తర్వాత మొదటి గంట సేపు వెంటనే క్షతగాత్రులను ఎలా రక్షించాలి ఏమేమి చేయాలో క్లుప్తంగా వివరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సోషల్ మీడియాను అతిగా వాడి మోసపోవద్దని, ఎవరికి నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ పాండేజీ, ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ కే విద్యాసాగర్, ఎన్‌హెచ్ 44 ఇండిపెండెంట్ ఇంజనీర్ టి. రామారావు, డిచ్‌పల్లి టోల్‌ప్లాజ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్ సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి రాస ఆనంద్ ఖాన్దేష్ సత్యం, కాలేజీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు రవాణా శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరంలోని శ్రీరామ గార్డెన్‌లో 2000 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జ్ కుంచాల సునీత, జిల్లా అధనపు కలెక్టర్ అంకిత్, డిసిపి బస్వారెడ్డి, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రోడ్డుపై ఎటువంటి భద్రతలను పాటించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి అనే అంశాలను వివరిస్తూ.. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. వాహనాలను ఎడమవైపు నడపాలని, స్పీడ్‌గా నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ వాహనాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ రోడ్ ట్రాన్స్పోర్ట్ రవాణా శాఖకు సంబంధించిన అధికారులు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్మూర్ మాట్లాడుతున్న ఎంవీఐ



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

యూజిసి ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా కొత్తగా తయారు చేసిన యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో టీయూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను కార్పొటీకరణ, కాషాయీకరణ చేయడానికి నూతనంగా యూజీసీలో కొత్తగా నిబంధనలను తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లో కేంద్రం పెత్తనం చేయడానికి కుట్రలు పన్నుతోందని, పారిశ్రామికవేత్తలను, తమ భావజాలానికి అనుకూలంగా ఉండే వారిని వైస్ ఛాన్సలర్‌లను నియమించడానికి సవరణలు చేస్తున్నారని, వైస్ ఛాన్సలర్ల నియామకాల విద్యాపరమైన అర్హతలను సడలిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీలో పీహెచ్డీ ప్రవేశాలలో సెట్, నెట్ లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, యూజిసి ముసాయిదాలో యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తొలగించే కుట్ర కూడా ఉందని అన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూజీసీ నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీయూ నాయకులు ప్రిన్స్, దేవిక, అక్షయ్, బిందు, తిరుపతి, మధు, రాజేందర్, బిమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించామని ప్రిన్సిపల్ సహిద ఫిర్దోస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. మైనార్టీ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 7995057941 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దొంగ అరెస్ట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దొంగతానికి పాల్పడ్డ వ్యక్తిని పోలీసుల అరెస్టు చేశారు. ఈమేరకు బుధవారం డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ఎస్‌హెచ్‌వోతో కలిసి వివరాలను వెల్లడించారు. రాత్రి సమయంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి దొంగ ఇంట్లోకి చొరబడి బంగారు ఆబరణాలు, కొంత డబ్బును దొంగిలించాడు. ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందల్ వాయి గ్రామంలో ఆసాది రాజేశ్వరి ఇంట్లో ఈ నెల 25న రాత్రి ఇంట్లో చొరబడి బంగారు ఆభరణాలు, డబ్బులు దొంగిలించుకొని పారిపోయినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ వివరించారు. బాధితురాలు రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఇందల్ వాయి ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్ తన సిబ్బందితో కలిసి చాక చక్యంగా దొంగతనం చేసిన అదే గ్రామానికి చెందిన ఆసాది రాజేష్‌ను పట్టుకొని విచారణ చేశారు. దొంగ సొత్తును నిజామాబాద్ తరుణ్‌కు బంగారంను అమ్మినట్లు వివరించారు. దొంగ బంగారమని తెలిసికూడా కొనుగోలు చేసిన తరుణ్‌ను పట్టుకొని అయన నుండి దొంగిలించిన నగదును, బంగారం, ఒక మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి వెంటనే నిందితుడుని రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. చాకచక్యంగా వ్యవహరించి రెండు రోజుల్లోనే కేసును ఛేదించిన ఇందల్ వాయి ఎస్‌హెచ్ ఓ మనోజ్ కుమార్‌కు, సిబ్బందికి అభినందించారు.

విద్యార్థుల పట్ల అశ్రద్ధ తగదు :ఎంఈవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

విద్యార్థులపట్ల అశ్రద్ధ సహించేది లేదని మండల విద్యాశాఖ అధికారి డి. స్వామి తెలిపారు. మండలంలో ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. ఎండిఎంకు నాణ్యమైన సరుకులు వాడాలని, విద్యార్థుల ఫేషియల్ హాజరు వందశాతం జరగాలని సూచించారు. ఎస్ఎస్‌సి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 05 నుండి 25 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి యొక్క ఎఫ్ఏ పరీక్షల మార్క్స్ రిజిస్టర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం రోజు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో సమయాభావం వల్ల గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులను ప్రధానం చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలే రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి బోధన్ మండలం లంగ్డాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం పట్ల బుధవారం లంగ్డాపూర్ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటాలకు గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు చేయడానికి లంగ్డాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. నాలుగు పథకాలు పూర్తిస్థాయిలో గ్రామంలో ప్రతి ఒక్కరు లబ్ధి పొందడానికి అవకాశం ఉందన్నారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇండ్లు లబ్ది చేకూరుస్తాయని అన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

తగ్గెల్లి గ్రామంలో...

సాలూర మండలం తగ్గేల్లీ గ్రామాన్ని కూడా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహం చేస్తే కేసులు

షి టీం బృందం

విద్యార్థులక అవగాహన

నవతెలంగాణ-ఎడపల్లి

బాల్య వివాహంచేస్తే కేసులు నమోదు చేస్తామని షి టీం బృందం వెల్లడించింది.

మండలంలోని జైతాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం, ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్, షీటీం, డిడబ్ల్యు టీం బృందం అధికారులు భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. షీటీం పోలీస్ ఇబ్బంది మహేష్ మాట్లాడారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలుర కు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే పెళ్లిళ్ల చేయాలని, ఇది ప్రభుత్వ చట్టంలో ఒక నిబంధనని వారు తెలిపారు. మొదటగా తల్లిదండ్రులపై కేసు నమోదుచేయడంతో పాటు, బాల్య వివాహాలకుసహకరించిన అందరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. చాలామంది గ్రామీణ ప్రాంత లలో బాలికలకు పెళ్లీడు వయసు రాకముందే పెళ్లి చేస్తున్నారన్నారు. మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ రాణి మాట్లాడుతూ.. మండలంలోని ఏ గ్రామంలో బాల్య బాలివివాహాలు జరిగినా షి టీం బృందంతోపాటు, పోలీస్ అధికారుల సహకారం, అంగన్వాడి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బాల్య వివాహాలను నిషేధించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ బోధన్ మహేష్, డి డబ్ల్యు నిజామాబాద్ శాఖ అధికారులు స్వప్న, పుష్ప, కల్పన, అంగన్వాడి ఉపాధ్యాయురాల వకులదేవి, ప్రధానోపాధ్యాయు రాలు మమత, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న షీటీం బృందం

సమ్మెకు టీడీపి మద్దతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా చేస్తున్న కార్మికుల సమ్మెకు బుధవారం తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అడ్ హక్ కమిటీ సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ... కార్మికుల కుటుంబాలకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, వారి పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య తక్షణమే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, ఎల్లంకి పురుషోత్తం, లవంగ రాజు పాల్గొన్నారు.

పసుపు పరిశోధన స్థానాన్ని సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు



పసుపును పరిశీలిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, పసుపు పరిశోధనా స్థానాన్ని సిరిసిల్ల జిల్లా బాబు జగ్జీవన్ రావు, వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం సందర్శించారు. పరిశోధన స్థానాన్ని సందర్శించిన విద్యార్థులకు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మహేందర్, ఇతర శాస్త్రవేత్తలు పసుపులో తెగుళ్ళ, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. పరిశోధన స్థానంలో అభివృద్ధి చేస్తున్న వివిధ రకాల పసుపు వంగడాలపై విద్యార్థులకు శాస్త్రవేత్తలు వివరించారు. పసుపు సాగు విధానంపై, వివిధ రకాల పసుపులో ఉండే కురుకుమిన్ శాతంపై, పసుపు వల్ల ఉపయోగాల గురించి విద్యార్థులకు శాస్త్రవేత్తలు సవివరంగా తెలియజేశారు. విద్యార్థులకు శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాస్, పూడూరు జగిత్యాల జిల్లా పూడూరుకు చెందిన అభ్యుదయరైతు రామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ



మాట్లాడుతున్న మండల అభివృద్ధి అధికారి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని మెండోరా గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, సిలబస్ పూర్తిపై సమీక్ష, మధ్యాహ్న భోజనం, చదువుతున్న విద్యాభివృద్ధిని స్వయంగా పరిశీలించారు. వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, విడిసి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఎంపీడీవో ఉత్తమ ఎంపీడీవో అవార్డు పొందినందున సన్మానించారు.

దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాల తనిఖీ

- సెంట్రల్ సోషల్ ఆడిట్ బృందం



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సెంట్రల్ సోషల్ ఆడిట్ బృందం ఆకస్మికంగా బుధవారం తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ ప్రియ, ఉపాధ్యాయులు కృష్ణ, రాజేశ్వర్, ప్రభాకర్, సాయన్న, రాములు, రాధా, పోశెట్టి, పాల్గొన్నారు.

రానున్న వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా

- నిజామాబాద్ సర్కిల్ నోడల్ అధికారి (సిఈ, ఆపరేషన్) బి. అశోక్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందజేయనున్నట్టు నిజామాబాద్ సర్కిల్ నోడల్ అధికారి (సిఈ, ఆపరేషన్) బి. అశోక్ తెలిపారు. రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి నోడల్‌స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయాలని ఇటీవల డిప్యూటీ సీఎం బెట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఈ క్రమంలో రానున్న వేసవిలో మెరుగైన విద్యుత్ అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం బుధవారం వేసవి కాలానికి సంబంధించి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక (సమ్మర్ యాక్షన్ ప్లాన్) పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో 6కోట్ల వ్యయంతో 6 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు కొత్తగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 1.05 కోట్ల వ్యయంతో 21 కొత్త కెపాసిటర్ బ్యాంక్‌లు ఏర్పాటు చేశామన్నారు. 13.1 కోట్ల వ్యయంతో 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్స్ 41, 5 కోట్ల వ్యయంతో 105 కొత్త ఫీడర్ విసిబీలు మంజూరు చేసినట్టు తెలిపారు. 6.47 కోట్ల వ్యయంతో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ స్థాయి పెంచడం లేదా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, వాటి పనులు వేగంగా చేపడుతున్నట్టు చెప్పారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ భీంగల్ పట్టణాల్లో అధిక లోడు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు అదనంగా ట్రాన్స్‌ఫార్లు బిగించినట్టు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి కూడా పెంచారని అన్నారు. ఈ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురోగతిలో ఉన్న పనులు, ఇంకను చేపట్టవల్సిన పనులపై సమీక్షా నిర్వహించి మార్గ నిర్దేశనం చేశారు. సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఎస్.ఈ. రాపల్లి రవీందర్, ట్రాన్స్కో ఎస్.ఈ. సూర్య నరసింహ రావు, డీఈలు అల్లాపూర్ రమేశ్, పి వి రాజేశ్వర రావు, జాడే ఉత్తమ్, ఎం.డి ముక్తర్, డి వెంకటరమణ, జిల్లాలోని ఏడీఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-బోధన్

పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన జింక గంగాధర్ అనే వ్యక్తికి కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టగా న్యాయమూర్తి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్టు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ రాజు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆర్మూర్

పాఠశాలల విద్యార్థులకు మేను ప్రకారం భోజనం కచ్చితంగా ఉండాలని నిర్వాహకులకు, ప్రదానోపాధ్యాయులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనం బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గద్దె గంగాధర్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివేకానంద బి టాపర్స్ పాఠశాల విద్యార్థులు హర్షిత, వృందా జైన్, రిషిక, సంజులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్టు కళాశాల కరస్పాండెంట్ గురువేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రవిరెడ్డి, ప్రిన్సిపాల్ చందుపట్ల శ్రీకాంత్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు దిలీప్, ఉపాధ్యాయులు ముదాం శ్రీధర్, శశిప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెట్‌ను విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత సంఘం ఏరియా కమిటీ డిమాండ్ చేశారు. బుధవారం వందల మంది విద్యార్థులతో న్యూ బస్టాండ్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఏరియా అధ్యక్షుడు అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ.. వేల కోట్ల రూపాయలు విద్యార్థుల స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు విడుదల చేయకుండా గత ప్రభుత్వం చేసిన తప్పులను రేవంత్‌రెడ్డి సర్కార్ అనుసరించడం సరైన విధానం కాదని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న విద్యా వ్యతిరేక వైఖరి వల్ల విద్యార్థులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారని, కావున ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నిఖిల్, ఏరియా నాయకులు మమత, వినోద్, సాయిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

కాంతి ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



రిబెన్ కటింగ్ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెరికిట్‌లో కాంతి హైస్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ బుధవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వంటలు, స్వీట్స్ వారు స్వయంగా తయారు చేసి వాటిని ప్రదర్శించి అమ్మడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏ పని చేయాలనుకున్నా, ఏ పని చేస్తున్న వారినైనా, ఎప్పుడూ కూడా తక్కువ చేసి చూడకూడదని, అలాగే ఎంతో శ్రమతో నైపుణ్యంతో పండించి తయారు చేసే ఆహారాన్ని ఎప్పుడు వృథా చేయకూడదని, అలాగే వ్యాపారం చేసే విధానం అందులో లాభనష్టాలను గురించి తెలియజేయడమే ఈ ఫుడ్ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశమని కాంతి హైస్కూల్ ఫౌండర్ గంగారెడ్డి అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ హిమారాణి, శశాంక్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

రామలక్ష్మన్‌పల్లిలో పశువైద్య శిబిరం



పశువులకు చికిత్స చేస్తున్న పశువైద్యులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని రామ లక్ష్మణ్ పల్లి గ్రామంలో బుధవారం ఉచిత గర్భకోశ పశు వైద్య చికిత్స శిబిరము ఏర్పాటు చేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో పశు ఘన అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారు ఉచితంగా ఈ యొక్క శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. గర్భకోశ వ్యాధులకు 26 కృత్రిమ గర్భాధారణ రెండు సాధన చికిత్స 7 దూడలకు నట్టల నివారిణి 22 మొత్తము 57 పశువులకు ఉచితంగా మందులు ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ తిరుపతి ,పశు వైద్య సహాయకులు సురేష్, గోపాలమిత్రులు రమేష్, శివాజీ, రాములు,గంగాధర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోఆర్డినేటర్ కమిటీ మెంబర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్నా సౌత్ క్యాంపస్ లో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు క్యాంపస్ నుండి బిటిఎస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనం తరం అధ్యాపకులు మాట్లాడుతూ అర్హత గల అధ్యాప కులను పీహెచ్డీ గైడ్ షిప్ ఇవ్వాలని, మహిళా అధ్యాప కులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల నిలబెట్టుకొని ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ ఎం యాలాద్రి, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సునీత, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సరిత, డాక్టర్ నరసయ్య, రమాదేవి, శ్రీకాంత్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-రామారెడ్డి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పిప్పిరి గణేష్ ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు నియమించడంతో బుధవారం ఎల్లారెడ్డిలో గణేష్ను నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ అన్వేష్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్ల చలామణి కేసులో మరో నిందితుని అరెస్ట్

నవతెలంగాణ-గాంధారి



గాంధారి మండలంలోని చద్మల్ తండా గ్రామ పంచాయతీ లో సంక్రాంతి సందర్భంగా జరిగే లక్ష్మమ్మ జాతర సందర్భంగా నకిలీ నోట్ల కేసులో దొరికిన ఏడుగురు నేరస్థులను ఈనెల 24 తారీకు జ్యూడిషల్ రిమాండ్ పంపిన విషయం విధితమే. అయితే పరారీలో ఉన్న ఇద్దరు నిందితులలో ఒకరైన మారుసుకోల తిరుపతి అలియాస్ రాజును మంచిర్యాల జిల్లాలో పట్టుకుని విచారించి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపినట్టు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో నిందితుడు జగన్‌ను పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ సీఐ సంతోష్ కుమార్ , గాంధారి ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేసిన నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ రావు అన్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట సమయంలో గద్దర్ వినిపించిన గొంతును మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడం బండికి తగదని వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ చారి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో సైతం నిరంతరాయంగా

నాణ్యమైన విద్యుత్ సరఫరా

- విద్యుత్ సరఫరా పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

రానున్న వేసవిలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు నోడల్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారని కామారెడ్డి విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రావణ్ కుమార్ తెలిపారు. కామారెడ్డి సర్కిల్ నోడల్ అధికారి బి. శ్రీనివాస్ (ఎస్ఈ, క్వాలిటీ కంట్రోల్) కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ తమ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి సర్కిల్ కార్యాలయంలో వేసవి కార్యాచరణ ప్రణాళిక సమీక్షా సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి తన పరిధిలోని ట్రాన్స్కో అధికారి, సర్కిల్ ఎస్ఈ, ఇతర సంబంధిత విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో పురోగతిలో ఉన్న పనులు, చేపట్టవలసిన చర్యలు, లోడును సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు చర్చించినట్టు తెలిపారు. ప్రధాన అభివృద్ధి పై మాట్లాడుతూ విద్యుత్ సరఫరా మెరుగుపరిచే క్రమంలో, కామారెడ్డి 220 కేవీ సబ్ స్టేషన్ నుండి దోమకొండ 132 కేవీ సబ్ స్టేషన్ వరకు కొత్తగా 132 కేవీ లైన్ (14.7 కి.మీ.) రూ.4.2 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కొత్త లైన్ ద్వారా దోమకొండ 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, 132 కేవీ భిక్కనూర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్లకు, దోమకొండ, బిబిపేట్, మాచారెడ్డి, పాల్వంచ, బిక్నూర్, రామారెడ్డి మండలాల గ్రామాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రాన్స్‌కో, డిస్కం డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పలువురు